# చీటీల-భాగోతం!

★



రచన:

**"బి. ఏ. డి."**

చటుక్కున టైపుమిషన్ ముందు వరుస కుడిపాదం క్రిందనుంచి మడిచివున్న ఆ చీటిని అందుకున్నాను.

కుర్చీలోకి జారిపోతూ ఆ చీటి మడతన్ని విప్పాను.

'మీపేరు ప్రసాదరావు, నాపేరు....'

—అంతే వ్రాసి వుందందులో! నిజానికి, రోజుకు ఒకే ఒక వాక్యంతో. ఇలాంటి చీటీలు టైపుమిషన్ క్రింద చోటు చేసుకుంటున్నాయి, గత కొద్దిరోజులనుంచి!

తొలిరోజు, 'మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, నేను.' అన్న వాక్యంతో మొదలైన ఈ చీటీలభాగోతం, ఈరోజు, పై అసంపూర్తివాక్యంతో గల ఈచీటీవరకు సాగుతూవచ్చింది. ఇక రేపు....

* * *

ఇంతకీ ఎవరు ఇలా వ్రాస్తున్నారు-!....

మొదటిరోజు: వర్కు ప్రారంభించబోతున్న నాకు, టైపుమిషన్‌ముందు వరుస కుడిపాదంక్రింద మడిచిపెట్టి వున్న కాగితం ఒకటి నాకంట పడింది. యాదృచ్ఛికంగా దాన్ని చేతిలోకి తీసుకున్నాను.

మడతల్నివిప్పి చూసేసరికి, కనిపించిన ఆవాక్యం, ఆశ్చర్యంలో నన్ను నిలువునా ముంచేసి, చాలాసేపు ఉక్కిరి బిక్కిరి పెట్టేసింది.

'ఏమిటోయ్, ప్రసాదరావు! వర్కు వుంచుకొని, ఖాళీ కూచున్నావు?' భుజంపట్టి కుదుపుతూ అడుగుతూన్న హెడ్ పి. గార్ని చూసి, తేరుకున్నాను.

ఆకాగితాన్ని జేబులో పడేసుకుంటూ, 'అబ్బె! ఏమీ.. ఏమీ కాదండీ' అంటూ తలా తోకాలేని సమాధానం 'వా చెప్పినట్టు' అనేసి, వర్కులోకి ప్రవేశించాను.

—అప్పటినుంచి కుతూహలంగా టైపుమిషన్ ముం వరుస కుడిపాదంవేపు చూడడం, అక్కడ మడిచి వుంటూన్న చీటీలను తీస్తుండడం, వాటిలో వ్రాసివు వాక్యాలను చదువుతుండడం, కొంతసేపటికి నా అం నేనే తేరుకోవడం, జరిగిపోతున్నాయి, నేటివరకు!

మరి, ఈరోజు, ఈచీటీ అసంపూర్తివాక్యంతో దర మివ్వడం....

'ఇంతకీ ఈ చీటీల వెనుకవున్న వ్యక్తి ఎ వుంటారు?!'

మొదటిరోజే తేల్చేశాను....ఆ వ్యక్తిమాత్రం ఆఫీసులో లేరని! దీనికి కారణం, మా ఆఫీసులో లే ఎవరూ లేకపోవడమే!....

అప్పుడప్పుడుమాత్రం, మరో అనుమానంకూడా మదిలో తొంగిచూసేది. 'ఇంతకీ ఈ చీటీలవెనుక వ ఆడదేనా?' అని!—

ఏమో, ఈ అనుమానంకు కచ్చితమైన సమాధానం రేపు ఈపాటికి తెలియకపోదూ! రేపు ఆవ్యక్తి, తన పేరును తెల్పడం జరుగుతోందిగా మరి....

—మర్నాడు ఉద్వేగంతో నా సీటు ముందుకువచ్చి, టైపుమిషన్ ముందువరుస కుడిపాదం క్రిందనించి ఆచీటీని లాక్కున్నాను. మడతల్ని టకటకా విప్పాను.

'....మీపేరులోని మూడు అక్షరాలశబ్దాలను సరిగ్గా పేర్చితే వస్తోంది, పోల్చుకోండి. రేపు ఆదివారం, సో, మీకు తెల్పిందే, మళ్ళీ సోమవారంనాడే కలుస్తానని, బట్, ఈసారమాత్రం, చివరిగా కలుస్తాను....'

—పజిల్‌తో చిందరవందరైన నామనసులో ఓ మూలన, సంతోషం కదలాడుతోంది। ఈసారి మరో రెండువాక్యాలతో ఈ చీటీలబాగోతం కాస్తా విస్తరణ అయినందుకు.

'ఏమిటోయ్, ప్రసాదరావు। ఈరోజు ఇంకా రిజిస్టర్‌లో సంతకం చేయలేదు. టైం గడిచిపోయింది. రా, సంతకం చేయి....రిజిస్టర్‌ను ఆఫీసర్‌వద్దకు చేర్చేయాలి. ఏమిటీ మధ్య, పరధ్యానంతో వుంటున్నావు?' తన గది గుమ్మం ముందు నించుని మాట్లాడుతున్నారు హెచ్. సి. గారు.

నేను చటుక్కున కుర్చీలోనించి లేస్తూ, చేతిలో చీటిని జేబులోకి కుక్కేసుకుంటూ అటు నడిచాను. పైనించి క్రిందకు జారిపోతున్నట్టు.

—ఆదివారం కావడంతో, ఆఫీసువర్క్‌నించి నెట్టబడి, రెండు సమస్యలను ముందేసుకొని, రూంలో కూచున్నాను.

ముందుగా, మొదటిసమస్యగా, నిన్నటిచీటీలో ఇచ్చిన 'క్లూ' సహాయంతో, చీటీలవెనుక వ్యక్తి ఎవరై వుంటారో తేల్చుకోడానికి తంటాలు పడుతున్నాను. అరతావు తెల్లకాగితాన్ని క్లిప్‌వున్న అట్టకు తగిలించి, నా పేరులోని ఒక్కొక్క అక్షరాన్ని మళ్ళీ, మళ్ళీ పలుకుతూ, వాటి శబ్దాలను సక్రమంగా వింటూ, వాటిలో వ్రాయడానికి వీలుండే అక్షరాలను కాగితంమీద వ్రాస్తూ....

సుమారు పదినిమిషాలపిమ్మట, ఓ కచ్చితమైన పేరును రూపొందించగలిగాను. ఆ పేరును నెమరువేసుకుంటూ, ఆనందంలో మునిగి, ఈతకొట్టడం ప్రారంభించాను.

నిజానికి, ఆ ఆనందంలోనించి నేను బయటపడేసరికి, 'లంచ్ అవర్'' దాటిపోయింది.

గబగబా బట్టలేసుకొని, రూంకు తాళంవేసి, హోటల్‌కి వెళ్ళేసరికి....




Metropolitan
Wet Grinders

SIZE—
1- LITRE
TO
20- LITRES

Manufacturers

Phone : 32396

Metropolitan Industries

72, SASTRY ROAD : : COIMBATORE - 641 009.

'ఏం సార్! ఈరోజు భోజనంకు రాలేదు?' హోటల్ యజమాని పలకరించాడు, పడీపడీ నవ్వుతూ.

అంటే, 'భోజనం సెక్షన్' క్లోజై పోయిందన్నమాట, ఏదోచెప్పి. 'టిఫిన్స్ వున్నాయా?' అడిగాను. కడుపులో ఆకలి గిరగిరా తచ్చాడుతుంటుంటే!

'ఆఁ.' టక్కున అన్నాడు హోటల్ యజమాని.

కడుపులో మూడు టిఫిన్స్‌తో కాఫీ పడేసరికి, ఆకలి కాస్తా స్థిమితంపడి, ఓమూలకు వదిగిపోయింది....

తిరిగి రూంకు వచ్చేశాను.

పేరును కనుక్కోగలిగినందుకు మనసు ఉల్లాసంగా వుంటే, మెదడుకు, 'టైపుమిషన్ క్రిందకు ఆ చీటీలు ఎలా వస్తున్నాయా?' అన్న రెండోసమస్య గుర్తుకు రావడంతో, సమాధానంకై, ఆలోచనలతో చర్చలు జరుపుతోంది. చివరకు ఆ చర్చలు విఫలమైపోయాయి, సరైన సమాధానం దొరక్క! పిమ్మట, తల దిమ్మెక్కిపోవడంతో తాత్కాలికంగా ఆసమస్యను ప్రక్కకు నెట్టేసి, శుభ్రంగా తయారై, వీధిలోకి నడిచాను, రూంకు తాళం వేసేసి....

నడుస్తున్నానే కానీ, ఎన్నోరోజులనించి, ఈ చీటీల బాగోతం ఎలా ముగుస్తుందో? చివరికి ఏ అనుభూతిని మిగులుస్తోందో?' లాంటి ప్రశ్నలకు, సరిపెట్టుకొనేందుకు సరిపడే జవాబులు దొరక్క, సతమత మవుతూన్నట్టే—ఇప్పుడూ అలాంటి సమస్యలతోనే సతమతమవుతూనే వున్నాను.

* * *

—మన స్టేటు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి గ్రూప్ ఫోర్ పరీక్షలలో పాసై, 'టైపిస్టు'గా ఇక్కడ తాలూకాఫీసులో చేరాను. చేరి రెండునెలలు నిండాయి. ఈ చీటీల బాగోతం ప్రారంభమైంది! విచిత్రమేమిటంటే, ఈ వూరికి పూర్తిగా కొత్తవాడ్ని నేను. మంచి పరిచయస్తులంటూ ఎవరూ లేరు, నాకు! నిజానికి నాలో బిడియం అధికం! ఆ కారణంచేతనే నే నెవరితోనూ క్లోజ్‌గా మూవ్ కా(లే)ను. అది గుర్తించారేమో, మా ఆఫీసు హెచ్. సి. గారు. తనే చొరవతీసుకొని, నాతో మాటలు కలిపారు, తొలిరోజుల్లో. అతనివల్లనే నాకు ఇక్కడ ఓ రూం దొరికింది, త్వరగా!.

—మర్నాడు, ఆఫీసులోకి నడిచాను. పరుగులాంటి నడకతో!

ముందుగా హెచ్. సి. గారి రూంలోకి నడిచి, అతనికో 'నమస్కారం' ఇచ్చేసి, రిజిస్టర్‌లో సంతకం పెట్టేసి, నేరుగా సీటువేపు కదిలాను.

THERE IS JOY
WHERE THERE IS

HIGH PRESSURE WATER SYSTEM




JOTHI
Engineering Works
Industrial Estate,
MADURAI - 625 007.

—ATHMAS

పైపుమిషన్ ముందువరుస కుడిపాదం క్రిందనించి; మడిచిపెట్టివున్న చీటీని, చటుక్కున అందుకున్నాను. పులకరిస్తూన్న మనసుతో ఆ చీటీ మడతల్ని విడదీసి, చక చకా అందులోని వాక్యాలను చదువనారంభించాను.

'నాపేరును తెల్సుకోగలిగారా ? లేదా ?మీ తెలివికి పరీక్ష ఈరోజు సాయంకాలం ఆరునిమిషాల తక్కువ ఆరుకు పార్కు సెంటర్‌లోని 'ఏటు జెడ్ కార్నర్' వద్దకు రండి. పోలిక: నాపేరుకు తుల్యమైనది నా అభిలాష! సో, నా పేరును మీరు గుర్తించగలిగితే, నన్ను గుర్తించగలవచ్చు. బెస్టు యువర్ 'తెలివి'—

నోట్: నేను అచ్చట వుండేది 6-06 వరకే....!

—మళ్ళీ మళ్ళీ చదివాను. ఆ చీటీలోని వాక్యాలను. అన్నన్నిసార్లే పుంకరింతలకు గురైయ్యాను.

పర్మిషన్ తీసుకొని, గంటముందుగా రూంని చేరుకున్నాను.

మళ్ళీ మళ్ళీ స్నానం చేశాను.

వెతికి వెతికి ఓ మంచిడ్రస్సును ఏరుకొని, వొంటిమీద సర్దుకున్నాను.

ఒకటికి రెండుసార్లు చొప్పున, ఆరు, ఏడుసార్లు తలను దువ్వుకున్నాను; మొహానికి పౌడర్ పులుముకున్నాను.

ఇవన్నీ యాంత్రికంగానే చకచకా జరిగిపోయాయి.

పెట్టిన గడువుకు అయిదునిముషాలముందే, హద్దు పెట్టిన స్థలాన్ని చేరుకున్నాను.

'ఏం కావాలి, సార్!' ప్రశ్నించాడు ఏటుజెడ్ కార్నర్' లోనించి ఒకడు.

వూహించని ప్రశ్న. కానీ గబగబా ఆలోచించాను. వంటరిగావుండి, వస్తూన్నవారిని, అప్పటికే అక్కడ వున్న వారిని పరిశీలిస్తూ నించుంటే, కార్నర్‌లోనివారికి తప్పక ఏదైనా అనుమానం రావచ్చు. కనుక, నాటకాల పుస్తకాలను చూపమన్నాను. కారణం, అవి అందుబాటులో వుండవు. ఎవరో, ఎప్పుడో తప్ప; తరుచుగా వాటిని అడగరని నా ఆలోచన! ఆ కారణంచేతనే అవి ఏమూలవున్నాయో చూసి, తెచ్చేసరికి కాస్తా టైం పడుతోంది, ఆ కార్నర్‌లోనివారికి.... నాక్కావలసింది, కొంతసేపు. నేను ఇక్కడ వుండడమే కదా!—

నాచూపులు చక్కగా గాలిస్తోన్నాయి. అక్కడకు వస్తూన్నవారిని, అప్పటికే అక్కడకు చేరినవారిని, చేతి వాచీలోని టైంను.

నాచెవులు పొంచి, పొంచి వింటున్నాయి. అక్కడ చోటు చేసుకుంటూన్న మాటలను.

సరిగ్గా 5-54 అయ్యింది.

నా చూపులు, చెవులు విడివిడిగా తమ తమ పనులను నిర్వర్తిస్తున్నాయి, ఒక్కక్షణాన్నికూడా వృధా కానివ్వక!

అంతలోనే—'ఇవి ఇరవై పుస్తకాలు, సార్! మీక్కావలసినవి తీసుకొని, మిగిలినవి ఇవ్వండి....' అంటూ పుస్తకాలను నా ఎదురుగా లెక్కపెట్టి, నాకందించాడు, ఆ కార్నర్‌లోనించి ఒకడు!

ఆ పుస్తకాలను అటు ఇటు తిప్పుతున్నానే కానీ, నా చూపులు; నా చెవులుమాత్రం అత్రుత పడుతున్నాయి.

ఒకవంక జతలుగా, జతలు జతలుగా, వంటరిగా వస్తూన్నవారిని....ముఖ్యంగా లేడీస్‌ను, మరోవంక చేతిలోని




కావలెను

చిరకాలముగా మేము తయారుచేస్తూన్న ఆర్ట్, సిల్కు, జమకాళాలు, నూలు జమకాళాలు, కలర్ బెడ్‌షీట్స్ వగైరాలకు ఆర్డరు బుక్‌చేయుటకు మంచి అనుభవస్తులైన వారినుంచి కమిషన్ పద్ధతిపైన దరఖాస్తులు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone : 731 P. B. No. 61

**Kumareshan Textiles**

PALANI ANDAVAR KOIL ST - BHAVANI - 638 301.

పుస్తకాలను చిందరవందరగా, మధ్యమధ్యన ఓరగా టైం ను గమనిస్తున్నాను నేను.

ఆరుగంట లైంది!—

ఉఁ హుఁ. లాభం లేకపోతోంది. నేనొచ్చినపని 'వృష్ కాకి'లా తయారవుతోందా? ప్చ్!....నా 'తెలివి'కి జీరో' మార్కు పడుతోందా ?!....

గడువుకాలం క్షీణిస్తున్నకొద్దీ నా చూపుల చొరవ, నా చెవుల గాబరా అధికమవుతోంది.

పుస్తకాలను వాపసు చేసేశాను, ఏదో చెప్పుతూ!

టైం—6.05.

గుండెలో 'లబ్ డబ్'ల స్థితి తలక్రిందులవుతోంది.

అంతలోనే, ఓగొంతు వినిపించి, నావొళ్ళు జలదరించింది?

అటు చూశాను, గబుక్కున. ఆవెంటనే వాచీలోకి చూశాను. 6.06కు ఒక్క సెకండ్ తక్కువ. నా వొళ్ళు జలదరింపుకు కారణమైన ఆ గొంతు తాలూకువ్యక్తిని, హడావిడిగా ప్రశ్నించాను. వున్న ఒక్కక్షణం వృథా కాకుండా....'మీపేరు 'శారద' కదూ!'

ఆమె నన్నుచూసింది, సన్నగా నవ్వింది.

కార్నర్‌లోనించి ఒకడు, ఓ చిన్నపాకెట్టును ఆమె కందించాడు. అప్పుడే ఆమెనించి చిల్లరడబ్బులను అందుకుంటూ....

ఆమె నావంక మళ్ళీచూసి, మళ్ళీ నవ్వింది. అక్కడ నించి కదిలిపోతూ.

ఆమె వెనుకే నేనూ కదిలాను.

కొన్ని క్షణాలతర్వాత, ఆమెప్రక్కకు, కాస్తా దూరం లోచేరి, ఆమెతో నడుస్తున్నాను.

'అభినందనలు....' అందామె.

'ఎందుకో ?!' అడిగాను.

'మీ 'తెలివి'కి....'

'మీరిచ్చిన 'క్లూ'ల తోడుతో మీపేరును, మిమ్మల్ని గుర్తించగలిగాను....మాత్రం గొప్ప 'టెన్షన్' ననుభవించాను సుమండీ.'


ఆమె నిశ్శబ్దంగా నవ్వేసింది.

'గడువు గడిచిపోతోంది. అయినా, మీజాడ లేదు.... మీరు 5.54 కు వస్తామన్నారు '

'కాదు....'

'ఏమిటి, కాదా !!'

'అఁ, నేను వస్తానని రాయలేదే! రమ్మనమని రాశాను. మీ 'తెలివికి పరీక్ష'కు గడువు 6.06 వరకు! నే వొచ్చేది, 6.06కు ఇంకా వదిసెకండ్లు వుందనగా....'షార్ప్' టైం




Buy........
KING
SUBMERSIBLE
PUMPS
★
FOR YOUR
WATER
PROBLEMS
★
Mfrs:— Phone: 30948
SACRED HEART
INDUSTRIES
394, Dr. Nanjappa Rd ,
COIMBATORE-641 018.


అయినా, 'షార్పు'గా వుంది, మీతెలివి. సో, ఆయాం హాపీ— బట్, మీరు తొలిగా, నానించి క్లారిఫికేషన్ కోసం, ఈవిషయాన్ని ప్రస్తావిస్తారనుకో లేదుస్మీ!'

'అంటే ?!'

'మన కలయికకు కారణం....'

'చీటీల బాగోతం....' మామూలుగా చెప్పాను, ఆమెకు అడ్డు తగిలి.

'కాదనను. కానీ 'అని ఎలా మీ సీటువద్దకు వచ్చాయి?' అని తెల్సుకోవడానికి మీరు ఇప్పటికీ ప్రయత్నించక పోవడం విడ్డూరంగా వుంది!'

నాలిక కర్చుకున్నాను. వెంటనే సర్దుకున్నాను. చెప్పాను: 'నిజమే. కానీ, వ్యక్తిగతంగా కల్పిందుకు నాలో తలెత్తిన ఆనందాశ్చర్యాలు, అందుకు నన్ను ప్రోత్సాహించలేదన్నది మీరు గ్రహించాలి, ఇక్కడ.'

ఆమె మృదువుగా నవ్వేసింది.

'చెప్పండి....' టక్కున అడిగాను, వెంటనే.

'ఒక్కమాట. నాపై మీకు కలిగిన అభిప్రాయం ఏమిటో, ముందు చెప్పండి, ప్లీజ్.'

వెంటనే మాట్లాడలేకపోయాను!

ఆ సమయంలోనే, 'ఫ్రోసీ, మీరన్నట్లు, ఆ 'చీటీల

భాగోతం' పై, 'మీరు ఏర్పర్చుకున్న అభిప్రాయం ఏమిటో' అన్నదైనా చెప్పండి ?'

ఆగి, చెప్పాను: 'మనసులో భావాల్ని మాటలతో చెప్ప లేకపోతున్నాను. కానీ, ఒక్కటి చెప్పగలను. మనది మాత్రం, 'వెరైటీ లవ్' అన్నది కచ్చితమైన నిజం.'

'థాంక్స్....'

'ఎందుకో ?!'

'నన్ను, తప్పుగా వూహించుకోనందుకు....'

నే నేమీ మాట్లాడలేదు

ఆమె మాట్లాడింది ' నాగురించి' అంటూ చెప్పింది: 'నేను, ఓ సామాన్య కుటుంబంకు చెందిన ఆడపిల్లను. చదువు, ఇంటర్మీడియట్, థర్డుక్లాస్. అభిలాష: 'పేరుకు తగ్గట్టే....'

'కార్నర్‌లో మీరు 'వీణ' తీగను అడిగేటప్పుడే, మీరై వుంటారని భావించాను. ఆ భావన తప్పుకాలేదు....' ఆమెకు అడ్డుతగిలి అన్నాను.

చిన్నగా నవ్వేసి, 'నాకు వచ్చిన 'వీణ' పాఠాలను, కొద్దిమందికి నేర్పుతూ, మిగులులేని సంపాదనను సంపాదించగలుగుతున్నాను.' చెప్పింది, ఆమె.

అప్పుడే అన్నాను: 'అలా పార్కులో కూచొని మాట్లాడుకుందామా ?'

'మన్నించాలి. మీరు మా ఇంటికి రావాలి....ఎదురు చూస్తూవుంటాను.'

'ఇంటికా ?'

'ఏం ?!'

'.............'

సందేహం ఎందుకు ? చెప్పండి: '

'ఏమీలేదు. నా అనుమానం, అంతా, మీవాళ్ళు....' మాటలను పేర్చుతున్నాను.

'నిజానికి, 'మావాళ్లే మనల్ని కలిపారు' అన్నది నిజం' వెంటనే చెప్పిందామె, అప్పుడే.

'అంటే ?!'

'అంటే, మీ సీటువద్దకు, ఆ చీటీలు రావడానికి, మా నాన్నగారి 'ఆయిడియా'యే కారణం....'

'కాస్త వివరంగా చెప్పండి, ప్లీజ్ ...'

'మీకు సంబంధించిన వివరాలన్నింటినీ సేకరించి, తృప్తిపడిన నాన్నగారు, మీతో నన్ను కలిపేప్రయత్నంగా, ఆ 'చీటీల భాగోతం'ను నిర్వహించారు. నిజానికి, అతను చెప్పినట్టే నేను రాసి ఇచ్చేదాన్ని, ఆ చీటీలను ; పిమ్మట వాటిని మీరు ఆఫీసుకు రాకముందే, మీ సీటువద్ద వుంచే వారట, నాన్నగారు.'

'ఒక్కమాట, మీ నాన్నగారు....'

'మీ ఆఫీస్ హెచ్. పి. గారు....'

'ఆఁ....ఎందుకిందంతా నడిపించారు ?!'

'వింతగా వుంది....' ఆగి, అంది శారద.

'ఏమిటి ?!'

'మీతెలివి, ఇంతవరకు 'షార్పు'గా వుంటుందని విశ్వసించాను స్మీ....'

'ప్లీజ్, తర్కం వద్దు....క్లుప్తంగా, దీనికంతటికీ 'కారణం' చెప్పండి ...'

క్షణమాగి, చెప్పింది, ఆమె 'వరకట్న సమస్య....'

ఆశ్చర్యపడ్డాను. కారణం ?

వరకట్నాన్ని ఎదిరించేవాడికి. అనుకున్నసంబంధం దొరికినదానికి.

Estd. 1957 Phone : 3 7 3



ఎల్లప్పుడూ........

మా ప్రసిద్ధి చెందిన

* జంకాళాలు, * బెడ్ షీట్లనే

ఉపయోగించండి.

ఆంధ్రప్రదేశంలో, మా ప్రతినిధిగా చేరుటకు సమర్థులైనవారి నుంచి దరఖాస్తు కోరబడుచున్నాము.

: తయారించువారు :

**Rainbow Industrials**

P. B. No. 261 : : BHAVANI - 638 302.